విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 9
సోమవారం 15, డిసెంబర్ 2025

రైస్‌మిల్లులో అదనంగా ధాన్యం బస్తాలు నిల్వలు ఉంటే కఠిన చర్యలు తప్పవు : తహశీల్దార్ ఎం శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వస్తున్న దాన్యం సకాలంలో అన్లోడింగ్ చేయాలని , రైతుల నుండి అదనంగా ధాన్యం డిమాండ్ చేస్తే అటువంటి మిల్లు యాజమాన్యాలపై చర్యలు తప్పవని ప్రభుత్వ నిబంధనలు పాటించి రెవిన్యూ శాఖతో సహకరించాలని తహశీల్దార్ ఎం శ్రీను కోరారు. ఆదివారం మండల పరిధిలో కలవరాయి న్యూ ఎం ఆర్ ఎం రైస్ మిల్లులో 88 ట్రాక్ సీట్లను జనరేటర్ చేసి 596 మెట్రిక్ టన్నులు మరియు ఇంకా 27 ట్రక్ సీట్లను అన్లోడ్ రెండు బ్యాచ్ లు హమాలీలు ద్వారా పూర్తి చేశారు. పట్టణంలో రవితేజ ట్రేడర్స్ రైస్ మిల్లును పరిశీలన చేశారు.

మాజీ సైనికులు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలో శివారు గిరిజన గ్రామాలయిన చిన్న మోసూరు వలస, చిలకమ్మ వలస, ఎరకందరవలస, సీయోను వలస, విజయపురి తదితర గిరిజన గ్రామాల్లో ఆదివారం బొబ్బిలి మాజీ సైనికుల సంక్షేమ సంఘము అధ్యక్షులు రేవళ్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు మరడ రామునాయుడు పర్యవేక్షణలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ మానవసేవ, సామాజిక బాధ్యతలో భాగంగా నిరుపేదలకు, అభాగ్యులకు అండగా నిలవడం.. చలికాలంలో వృద్ధులకు వెచ్చదనాన్ని అందించడం, వారి కష్టాలను తగ్గించడం మాజీ సైనికులు బాధ్యతగా తీసుకున్నారన్నారు. మండలంలోని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులు రామినాయుడు మాట్లాడుతూ వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా సంఘం సభ్యులు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. అలాగే మహిళలకు పిల్లలకు వస్త్రములు, టువ్వాళ్ళు, పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.. బాలింత మహిళకు 500 రూపాయలు చీర పసుపు కుంకుమలు అందించారు కార్యక్రమంలో కార్యదర్శి ఏ గోవింద నాయుడు ఉప కార్యదర్శి ఎస్ ఆర్ మోహన్ రావు, వనమిత్ర కృష్ణ దాస్, సభ్యులు భోగి ఈశ్వరరావు సి హెచ్ మోహన్, సిహెచ్ త్రివేది, చంద్రమౌళి, పి నాగేశ్వరరావు, వియన్ శర్మ, పాండ్రంకి రవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి
- కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు. మండలాల్లోనూ పిజిఆర్ఎస్ మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

వీఆర్ఏల సమస్యల గుర్తించి పదోన్నతి కల్పించాలి

ఏపీ దళిత కూలి రైతు సంఘం డిమాండ్.

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని 29 రెవిన్యూ గ్రామాలల్లో పనిచేస్తున్న వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలని ఏపీ దళితుకూలి రైతు సంఘం మండల అధ్యక్షుడు దేబార్కి కిరణ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రమైన వేపాడలో విలేకరులతో దళితుకూలి రైతు సంఘం మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిసిఎల్ఏ ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా ప్రస్తుతం సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వీఆర్ఏలకు రాత్రి సమయంలో విధులు నిర్వహించాలని చెప్పడం బాధాకరమన్నారు.వి ఆర్ఏలకు పదోన్నతి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖాళీగా ఉన్న అటెండర్,వాచ్మెన్, రికార్డ్ అసిస్టెంట్, వీఆర్ఏ పోస్టులను అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేయాలని,తెలంగాణ రాష్ట్రంలో వలే అమలవుతున్న విధంగా ఏపీ రాష్ట్రంలో వీఆర్ఏలకు కూడా పేస్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వీఆర్ఓలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోర అప్పారావు,పుచ్చ సుధాకర్, మేలిపాక సన్నీ బాబు, వెలగాడ మరియదాసు, పొడుగు అప్పారావు, కడారి చాణక్య, తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో ఆర్మీ జవాన్ బంధాపు విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మెరకముడిదాం : మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బంధాపు ఈశ్వరప్రసాద్ 16-12-2024న దేశసేవలో అమరవీరులయ్యారు. వారి త్యాగానికి చిరస్మరణగా, స్వతంత్ర భారతవాణి గుర్తుగా అమరవీరుడు బంధాపు ఈశ్వరప్రసాద్ విగ్రహాన్ని ఆదివారం భీమవరం గ్రామంలో ఘనంగా ఆవిష్కరించారు.అమరవీరుడు ఈశ్వరప్రసాద్ బంధువులు స్వయంగా ఏర్పాటుచేయడం విశేషం. విగ్రహ ఏర్పాటు కోసం భీమవరం వాస్తవ్యులు పేరిచర్ల శ్రీనివాసరావు (శ్రీనుబాబు) స్వచ్ఛందంగా స్థలాన్ని దానం చేయగా, వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఆర్మీజవాన్ త్యాగం, ధైర్య సాహసాలు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు బంధువులు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, స్నేహితులు, మాజీ సైనిక సంఘం సభ్యులు, అభిమానులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అమరవీరుడు బంధాపు ఈశ్వరప్రసాద్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ విగ్రహం భీమవరం గ్రామానికి గర్వకారణంగా నిలవడంతో పాటు, యువతలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ప్రజాసేవలో మేము సైతం ... మాజీ సైనికులు

విశాలాంధ్ర-భోగాపురం: ప్రజలను ప్రభావితం చేసే ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి సేవలు అందించాలని భోగాపురం మాజీ సైనికుల సంక్షేమ సంఘం సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని సంఘ అధ్యక్షుడు సవరం రాంబాబు తెలిపారు. భోగాపురంలో మాజీ సైనికుల సంక్షేమ సేవా సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యంగా మాజీ సైనికులు, వారి కుటుంబాలుకు, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ ప్రయోజనాలపై అవగాహన కల్పించామన్నారు, అలాగే పరస్పర సహకారం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించామని చెప్పారు. మాజీ సైనికుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించామని,అలాగే మాజీ సైనికులు తమ విలువైన సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారన్నారు . ఈ కార్యక్రమంలో భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాల సైనికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీనటి శ్రీలీల

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణం ఆదివారం సినీనటి శ్రీలీల రాకతో ఒక్కసారిగా కోలాహలంగా మారింది. పట్టణంలోని ప్రముఖ సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకావడంతో, ఆమెను ఒక చూపు చూడాలని అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే మాల్ పరిసర ప్రాంతాల్లో యువత, అభిమానులతో జనసమ్మర్దం నెలకొంది.

కార్యక్రమ స్థలానికి చేరుకున్న శ్రీలీలకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్టేజీపైకి వచ్చిన ఆమె అభిమానులకు చేతులు ఊపుతూ, చిరునవ్వులతో పలకరిస్తూ ఉత్సాహంగా స్పందించారు. అనంతరం జ్యోతి ప్రజలను చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజాం ప్రాంత ప్రజలకు అతి తక్కువ ధరలకు అందించి ఏకైక షోరూం సిఎంఆర్ షాపింగ్ మాల్ అని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇంతటి ఆదరణ లభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తనను అభిమానించే యువత ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీలీల రాకతో యువత కేరింతలు, ఈలలు, హర్షధ్వానాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు పోటీపడటంతో కొంతసేపు కార్యక్రమ ప్రాంగణం దగ్గర తీవ్ర గందరగోళం నెల కొంది. భద్రతా సిబ్బంది, పోలీసులు జనాన్ని నియం త్రించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.నటి రాక కారణంగా మాల్ పరిసర రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కొంతసేపు ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లించారు. అయినప్పటికీ అభిమానుల ఉత్సాహం మాత్రం తగ్గలేదు.శ్రీలీల హాజరుతో మాల్ ప్రారంభోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం ముగిసిన అనంతరం ఆమె అభిమానులకు చేతులు ఊపుతూ అక్కడి నుంచి వెళ్లిపోవడంతో, అభిమానులు ఆనందోత్సాహాలతో తిరిగి వెళ్లారు.

సూరూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ ఆవిర్భవించి 50 సంవత్సరములు ఐన సందర్భంగా సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ పేరిట, రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణోత్సవం జరుపుటకు, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూఖ్ షిబ్లీ గారి సూచనల మేరకు స్వర్ణోత్సవ పోస్టర్ ను,బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) వారి చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షులు బాషా, సభ్యులు జాఫర్, బాబ్జి, ఉర్దూ లైబ్రేరియన్ ఎం ఏ. ఖుద్దూస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అల్లాడ భాస్కర్ రావు పాల్గొన్నారు.

కే.సీతారాంపురం గ్రామంలో అగ్ని బాధితులను ఎమ్మెల్యే బేబీనాయన పరామర్శ

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

విశాలాంధ్ర-బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని తెర్లాం మండలం, కే.సీతారాంపురం గ్రామంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో 12 పూరిళ్లు దగ్ధం అయ్యి, పాపాయమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పై ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) నిన్న అందుబాటులో లేనందున ఆదివారం ప్రమాద ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.ప్రతి ఒక్క బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, సంబంధిత అధికారులతో మాట్లాడి, వారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.. అలాగే, ప్రతి బాధిత కుటుంబానికి కొన్ని రోజులకు సరిపడా బియ్యం, వంటసామన్లు, బట్టలు, దుప్పట్లు మరియు కొంత నగదును సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి , తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేష్ గారు, మర్రాపు శంకర్రావు , రెడ్డి శంకర్రావు , కరణం రమేష్ , పల్లా జగ్గారావు గారు, బంకురు తిరుపతి గారు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మిని దర్శించుకున్న గాజువాక అదనపు జిల్లా జడ్జి



విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి లో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని గాజువాక అదనపు జిల్లా జడ్జి జి .షణ్ముఖరావు ఆదివారం నాడు కుటుంబంతో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పాలకవర్గం నుండి కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, కమిటీ సభ్యులు కనకరత్నం గాజువాక అదనపు జిల్లా జడ్జి జి షణ్ముఖరావు కుటుంబానికి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాలువతో సన్మానించి కనకమాలక్ష్మి అమ్మవారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎపిహెచ్‌హెచ్‌ఇ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆంధ్ర ప్రదేశ్ హియరింగ్ హ్యాండి క్రాఫ్ట్ ఎంప్లాయిస్ అసోషియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం పట్టణంలోని ఎపిఎన్‌జివో హెూంలక్ష నిర్వహించారు. జిల్లా నూతన అసోషియేషన్ అధ్యక్షునిగా టి.సూర్యనారాయణ, అసోషియేషియేట్ అధ్యక్షునిగా సిహెచ్. రవికుమార్, ఉపాధ్యక్షులుగా డి.రాధ, ప్రధానకార్యదర్శిగా వి. అచ్చుతరామమూర్తిలతోపాటు 11మందితో నూతన కమిటీని ఏర్పాటు చేసారు.

టెట్ మినహాయింపు సాధించి తీరుతాం

ఎన్‌టిఎ కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్సీ చిరంజీవి వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం: ఎంతో సీనియర్‌లుగా ఉన్న ఉపాధ్యాయులు టెట్ పరీక్ష వలన ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, టెట్ మినహాయింపు సాదించి తీరుతామని ఉత్తరాంధ్ర శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు భరోసా ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖామంత్రి లోకేష్‌బాబుతో మాట్లాడి సుప్రీం కోర్టులో ఫిల్ వేయడం జరిగిందన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌జివో హెూంలో నోబుల్ టీచర్స్ అసోషిక్మీఎషన్ (ఎన్‌టిఎ) నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిరంజీవిరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. టెట్ విషయంలో ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో మన రాష్ట్ర ఎంపిలు మాట్లాడి చట్టంలో మార్పులు తేవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు ఎటువంటి అవసరం వచ్చినా తాను నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. న్యాయబద్దమైన ఏసమస్య అయినా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. మీకు రావాల్సిన బకాయిలను ఇప్పించేందుకు మా ఐదుమంది ఎమ్మెల్సీలను కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యవర్గ సమావేశానికి మరో ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన ఎన్‌టిఎ రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాసరాజు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. హైమారావు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఎస్‌టియుకు చెందిన 23మంది జిల్లా సభ్యులు, 16 మండల శాఖలు, రెండు పట్టణ శాఖలు ఎన్‌టిఎలో చేరడం జరిగింది. అనంతరం ఎన్‌టిఎ నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా కె. జోగారావు, ప్రధానకార్యదర్శిగా బి. గోవిందనాయుడు, రాష్ట్ర కౌన్సిలర్‌లుగా చిప్పాడ సూరిబాబు,ఎం.మురళితోపాటు ఇతర కార్యవర్గాన్ని ప్రకటించారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : స్క్రబ్ టైఫస్ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి పట్టణానికి చెందిన సత్యరామా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆదివారం చీపురుపల్లి మండలం రాయవలసి లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామం మొత్తం ర్యాలీగా తిరిగి పరిసరాల పరిశుభ్రత పట్ల నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త నిల్వలను వేరుచేసి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత తో వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కాలుష్య నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. వ్యక్తి గత మరుగుదొడ్ల వినియోగం వలన గ్రామ పరిసరాలు మెరుగుపడతాయి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ టి ముకుందరావు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ మీసాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

లోకాదాలత్‌లో 94 అనధికార మద్యం వ్యాజ్యాల పరిష్కారం

రూ. 3.61 లక్షల అపరాధ రుసుము వసూలు

విశాలాంధ్ర-పూసపాటిరేగ : భోగాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో గత సంవత్సరం అక్టోబర్ 01, 2024 నుంచి మార్చి 15, 2025 వరకు నమోదైన అనధికార మద్యం వ్యాజ్యాలకు సంబంధించి మొత్తం 94 వ్యాజ్యాలను శనివారం నిర్వహించిన జాతీయ లోకాదాలత్‌లో పరిష్కరించారు. ఈ లోకాదాలత్ ద్వారా మొత్తం రూ.3,61,722/- (మూడు లక్షల అరవై ఒక వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు) అపరాధ రుసుము వసూలైనట్లు పోలీసులు తెలిపారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

- అధికారాలు ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వ లేదని ఆవేదన
- సమావేశంలో గందరగోళ పరిస్థితి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. ఇ సమావేశంలో వివిధ శాఖ అధికారులు.ప్రజాప్రతినిధులు పాల్గొని మండలంలోని వివిధ సమస్యలు, వాటి పరిష్కారాలపై చర్చించారు. ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులు విలువనీయటం లేదని మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీల వాదనలపై ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ అధికారుల తీరు మార్చుకొని ప్రోటోకాల్ పాటించాలని అన్నారు.గోపాలపల్లి పంచాయతీ పరిధిలో ఒక ప్రైవేట్ వ్యక్తి ప్రభుత్వ భూమిని ఆక్రమించి అనుమతులు లేకుండా భవనం నిర్మించి, అక్కడ రేవ్ పార్టీలతో పాటు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని గోపాలపల్లి సర్పంచ్ ఆదారి మహేశ్వరావు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులు, పోలీసులకు తెలియజేసినా నామమాత్రపు పర్యవేక్షణతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై పోలీసుల నుంచి వివరణ కోరేందుకు ప్రయత్నించినప్పటికీ సమావే శానికి పోలీస్ శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. అలాగే ప్రజాదర్బార్ కార్యక్రమం లో ప్రోటోకాల్ పాటించకుండా తమకు కనీసం స్టేజీపై పేరు ప్రస్తావించలేదని, కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వలేదని తాము ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారమనే కారణంతో చిన్నచూపు చూస్తున్నారని ఎంపీపీ ఎస్. సోమేశ్వరరావు, ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోష్ కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావు ఆహ్వానించి అవమానించారని వారు తెలిపారు. మండలంలో కొంతమంది సర్పంచులు తమ గ్రామ సచివాలయాల పరిధిలోని అధికారులు కనీస గౌరవం కూడా ఇవ్వడంలేదని సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, తాసిల్దార్ శ్రీనివాసరావు, జి ఎస్ డబ్ల్యు డిప్యూటీ ఎంపీడీవో జే విష్ణుమూర్తి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు వివిధ శాఖల మండల అధికారులు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కబ్జాపై పట్టించుకునేవారేరి..!

- అట్టాడ లేఅవుట్‌లో దాదాపు 6 ఎకరాలు ఆక్రమణ
- సర్వేలో వాస్తవాలుతేల్చిన రెవెన్యూ

గతంలో రెవెన్యూ అధికారులు పాతిన హెచ్చరిక బోర్డు

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ రెవెన్యూ లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, కాపాడాలని ఆధారాలతో పాటు గ్రామ ప్రథమపౌరుడు ఫిర్యాదు చేస్తే పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. రియల్ వ్యాపారులు కొంత జిరాయితీ భూములను కొనుగోలు చేయడం, పక్కనే ఉన్న ప్రభుత్వభూమిని కబ్జా చేసి లేఅవుట్‌గా మార్చి అమ్మకాలు చేసి కాసులు సంపాదించుకుంటున్నారు. కానీ ఈదారుణాన్ని అరికట్టాల్సిన రెవెన్యూ, ఇతర యంత్రాంగం మాత్రం తూతూ మంత్రంగా విచారణ చేసి వదిలేస్తున్నారు. దీంతో ఫిర్యాదు దారులు నిరుత్సాహం చెందుతున్నారు. అట్టాడ రెవెన్యూలో గ్రామానికి సమీపంలో దాదాపు 30 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమిని కొనుగోలు చేసిన విశాఖ జిల్లాకు చెందిన ఓ రియల్ సంస్థ హౌసింగ్ సొసైటీ పేరుతో వెంచర్ వేసింది. కొనుగోలు సమయంలో అనేక అవకతవకలు జరగడం, అవి మీడియా కంట పడకుండా కొందరి పెద్దలతో కలిసి రిజిస్ట్రేషన్‌లను చేయించడం అంతా రహస్యంగా జరుపుకున్నారు. కానీ ప్రస్తుత సర్పంచ్ పోతల అమ్మన్న దొర మాత్రం కొందరి సహకారంతో రియల్ వ్యాపారులతో పెద్ద యుద్ధమే చేస్తున్నాడు. లేఅవుట్ స్థలంలో దాదాపు 5నుంచి 6 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి కలిపివేసారని దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అనేక సార్లు మండల, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేస్తునే ఉన్నాడు. గతంలో ఆయన వత్తిడి మేరకు మండలంలోని అధికారులు విచారణ చేసి ప్రభుత్వ భూమి ఉన్నట్లుగా నివేదిక తయారు చేసి అక్కడ హెచ్చరిక బోర్డులను పాతారు. అంతే అక్కడితో తమ పని అయిపోయిందని విషయాన్ని వదిలేసారు. అధికారుల తీరుపట్ల గ్రామ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూమిని కాపాడాలని సర్పంచ్ కోరుతున్నాడు..

లోక్ అదాలత్‌లో 94 అనధికార మద్యం కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-భోగాపురం: ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, గత సంవత్సరం అక్టోబర్ 2024 నుండి ఆగస్టు 2025 వరకు భోగాపురం స్టేషన్ పరిధికి చెందిన పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో నమోదైన అనధికార మద్యం కేసులలో మొత్తం 94 కేసులు శనివారం నిర్వహించిన నేషనల్ లోకాదాలత్ కార్యక్రమంలో సెటిల్ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రవికుమార్ తెలిపారు.ఈ కేసుల పరిష్కారం ద్వారా సంబంధిత నిందితుల నుండి మొత్తం 3,61,722 రూపాయలు అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందన్నారు.

సమాచార పౌర సంబంధాల శాఖ గెట్ టు గెదర్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ తాటిపూడి ఎకో టూరిజం ఫారెస్ట్ కాటేజీల వద్ద ఆదివారం గెట్ టూ గెదర్ నిర్వహించింది. ఆ శాఖ సహాయ సంచాలకులు పి.గోవింద రాజులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డి.రమేష్, విశ్రాంత డివిజనల్ పీఆర్వో ఎంవిఎస్ మూర్తి, ప్రస్తుత కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడి రమేష్ మాట్లాడుతూ, నిరంతరం పని ఒత్తిడితో అలసిపోయే సిబ్బంది సేద దీరేందుకు అప్పుడప్పుడూ ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. అంతేకాకుండా అధికారులు, సిబ్బంది మధ్య స్నేహపూరిత వాతావరణం, సత్సంబంధాలు ఏర్పడేందుకు ఇలాంటి ఆత్మీయ కలయికలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. తాటిపూడి ఎకో టూరిజం ఫారెస్ట్ కాటేజీల వద్ద వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని, ఇక్కడ పర్యాటకుల కోసం చక్కని సౌకర్యాలను అటవీశాఖ ఏర్పాటు చేసిందని అభినందించారు.

రోడ్డు భద్రతే లక్ష్యంగా - హెల్మెట్ ధారణకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-గుర్ల: పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించినట్లు గమనించిన గుర్ల ఎస్.ఐ. పి. నారాయణరావు, వారిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం నివారించేందుకు హెల్మెట్ ఎంతో కీలకమని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందిగా సూచించారు. హెల్మెట్ ధరించడం శిక్షకు భయపడి కాదు - మన ప్రాణాల రక్షణ కోసమే అని తెలిపారు. ఇలాంటి మంచి అలవాట్లు ప్రతి ఒక్కరూ అనుసరించి, రోడ్డు భద్రతకు సహకరించాలని గుర్ల పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

జిఎంఆర్ఐటిలో విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన సుధామూర్తి

విద్య,వైద్యం,గ్రామీణ అభివృద్ధి లో జిఎంఆర్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-రాజాం : పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ (నామినేటెడ్), ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్పర్సన్, మూర్తి ట్రస్ట్ ఛైర్పర్సన్ శ్రీమతి సుధా మూర్తి ఆదివారం రాజాంలోని లిలిజి ఎం ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జి ఎం ఆర్ ఐ టి)లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్ల భాషపై పట్టు అవసరం, అయితే మాతృభాషను చిన్నచూపు చూడరాదని ఆమె సూచించారు. మాతృభాష-ఆంగ్ల భాషలు దేవకి-యశోదల మాదిరిగా వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ ఉపన్యాసం చేసిన జిఎంఆర్ గ్రూప్‌చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు మాట్లాడుతూ, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాలలో చేపడుతున్న సేవలను వివరించారు. జిఎంఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సివిల్ సర్వీసులు, ఉన్నత ఉద్యోగాలు, రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. సుధా మూర్తి విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. అనంతరం సుధా మూర్తితో విద్యార్థుల ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. జె. గిరీష్ నిర్వహించారు. భగవద్గీతలోని శ్లోకాలను ఉదహరిస్తూ లక్ష్య సాధనకు క్రమశిక్షణ, నిరంతర శ్రమ అవసరమని ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె జిఎంఆర్ వరలక్ష్మీ కేర్ ఆసుపత్రి, నైరెడ్ ఒకేషనల్ సెంటర్ను సందర్శించి నూతన సాధికారతా విభాగాన్ని ప్రారంభించారు. జిఎంఆర్ఐటి విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. 19 మంది గిఫ్టెడ్ చిల్డ్రన్‌కు స్కూల్ బ్యాగ్‌లు, వివిధ విభాగాలలో ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ గ్రూప్ బిజినెస్ చైర్మన్లు బి.వి. నాగేశ్వరరావు, జి.బి.ఎస్. రాజు, శ్రీమతి బొమ్మిడాల రమాదేవి, గ్రంధి పెదబాబు, పిడికె రావు, జిఎంఆర్విఎఫ్ అధికారులు, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా ప్రిన్సిపాల్ డా. సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

సమాజ సేవలతోనే వ్యక్తికి గుర్తింపు

రోటరీ క్లబ్ అధ్యక్షులు జేసీ రాజు

విశాలాంధ్ర - బొబ్బిలి : అంతర్జాతీయ రోటరీ సంస్థ సభ్యులుగా సమాజానికి అందించన సేవలు గుర్తింపు నిస్తాయని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అన్నారు స్థానిక రోటరీ కార్యాలయంలో బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి, కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో క్లబ్ అసెంబ్లీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ సభ్యులుగా ,సమాజానికి సేవలందిస్తూ కళింగ వైశ్య సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికైన బలి శ్రీనివాసరావు దంపతులకు, అలాగే అగ్రహారం వీధి ఆంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులుగా నియమింపబడిన కింతలి బంగార్రాజు కు,రోటరీ సంస్థనుబొబ్బిలి లో స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సంస్థ మొదటి అధ్యక్షులు చంద్ర కిషోర్ లకు రోటరీ సభ్యులు ఘనంగా సత్కరించారు. జె సి రాజు మాట్లాడుతూ జనవరి నెలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కాకి నాడ రంగరాయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియం లో నిర్వహించబోయే రోటరీ డిస్ట్రిక్ట్ సెమినార్ కు సభ్యులు హాజరై విజయవంతం చేయాలన్నారు. నాన్ రొటేరియన్స్ ను కూడా సెమినార్ కు హాజరయ్యేలా సభ్యులు చొరవ తీసుకోవాలన్నారు. అలాగే మన్యం జిల్లా భద్రగిరి లో గల బాలికల కాలేజ్, పాఠశాలకు అంతర్జాతీయ రోటరీ సంస్థ గ్లోబల్ గ్రాంట్ కింద 66 లక్షల నిధులతోఅభివృద్ధి చేయటానికిప్రాథమిక పరిశీలన రోటరీ సంస్థ పూర్తి చేసిందని ,త్వరలో మరోసారి వాటిని సందర్శించి నిధులు మంజూరు చేస్తారనితెలియ చేశారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి మాట్లాడుతూ జనవరి 10 వ తేదీన రోటరీ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ డాక్టర్ కల్యాణి చక్రవర్తి బొబ్బిలి సందర్శిస్తారని తెలియచేసారు బొబ్బిలి బి సి కళాశాల బాలికల వసతి గృహానికి 15 ఫాన్స్ ,ట్యూబ్ లైట్స్ అందివ్వాలని, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలికలకు 100 వరుపులు సమకూర్చాలని, మహిళల ఉపాధికి 10 హై స్పీడ్ కుట్టు మిషనులు ఇవ్వాలని సభ్యులు,ఉచిత వైద్య శిబిరాలు , బ్రెస్ట్ కాన్సర్,సె ర్విక్ కాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని తీర్మానం చేశారు. సమావేశంలో రోటరీ డైరెక్టర్ సింద్రీ శ్రీనివాసరావు, డాక్టర్ దివాకర్ బాబు జయప్రకాష్, నాగరాజు, రామ కృష్ణ సభ్యులు కృష్ణమోహన్,లక్ష్మీ దీపవల్లి, శంకర రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

తూర్పు కాపుల వనసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండ్రు

సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా:ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్

విశాలాంధ్ర-రాజాం : తూర్పు కాపుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని రాజాం శాసనసభ్యులు కొండ్రు మురళీ మోహన్ స్పష్టం చేశారు. ఆదివారం రాజాంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తూర్పు కాపులంతా ఐక్యంగా ఉండి పేదల అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారం అందించేందుకు తాను ముందుండి సాయం చేస్తానని హామీ ఇచ్చారు. రాజాంలో తూర్పు కాపుల చిరకాల కోరిక అయిన సామాజిక భవనం నిర్మాణానికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ భవనం ద్వారా సంఘ కార్యకలాపాలకు, సామాజిక కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంక్షేమ సంఘ అధ్యక్షులు శాసపు రమేష్ కుమార్, గురవాన నారాయణ రావు, టంకాల కన్నం నాయుదు, వావిలపల్లి రామ్మూర్తి నాయుదు, వంజరాపు రాము, ఆర్.వి.జె. నాయుడు, కడగల నాగరాజు, దూబ సూరవు నాయుడు, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వై.సీ.పీ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం

విశాలాంధ్ర -గుర్ల: వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ,జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ఆధ్వర్యంలో గుర్ల పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల, పొట్నూరు సన్యాసినాయుడు, రాష్ట్ర వైసిపి పార్టీ కార్యదర్శి, విజయనగరం,రాజాం నియోజకవర్గ పరిశీలకులు కే.వి సూర్యనారాయణ రాజు(పులి రాజు) ఈ పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సోమవారం నాడు జరిగే కోటి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా పార్టీ నుంచి రాష్ట్ర కార్యాలయానికి అందజేసే కార్యక్రమం విజయనగరం %జవీ=% జంక్షన్ దగ్గర ఉన్న వైయస్సార్ గారి విగ్రహానికి నివాళులర్పించి అక్కడినుండి కన్యకా పరమేశ్వరి ఆలయం మీదగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమంకు గాను ర్యాలీలో పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీలు, మెంబర్లు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లాన బంగారునాయుడు,మంత్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించి భావితరాలను కాపాడుకోవాలి

మేజర్ పంచాయతీలు జోరుగా ప్రచారం

విశాలాంధ్ర- చీపురుపల్లి : చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు వాడకాన్ని నిషేధిస్తూ పంచాయతీ కార్య నిర్వహణ అధికారి ఆదేశాలతో ఆదివారం నాడు పట్టణంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్లు ఎన్ రామ్మోహన్రావు, ఈశ్వరరావు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు వినియోగించడం వలన క్యాన్సర్ వ్యాధి ప్రభులే ప్రమాదం ఉందని, అదేవిధంగా నిర్లక్ష్యంగా వాటిని మురికి కాలువల్లో పడేయడం వలన మురికి నీటి నిల్వలు పెరిగి దోమలు అధికం కావడంతో రోగాలు ప్రబలుతున్నాయంటూ ప్రచారాన్ని నిర్వహించారు. పంచాయతీ ఆదేశాల మేరకు 55 మైక్రోల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ ను అమ్మిన, వాడిన, వారిపైన పర్యావరణ పరిరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేసి అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రచారం అనంతరం ప్లాస్టిక్ నిలువల పైన అధికారులు దాడులు నెరవేస్తారని ఈ సందర్భంగా వ్యాపారులకు వినియోగదారులకు హెచ్చరికలు జారీ చేశారు.

ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ 'ఓట్ చోర్ గద్ది చోడ్' ర్యాలీ

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్: ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఓట్ల దొంగతనానికి వ్యతిరేకంగా న్యూ ఢిల్లీ రామ్‌లీల మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఓట్ చోర్ గద్ది చోడ్' నినాదంతో భారీ ర్యాలీ మరియు నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరిపి విద్యాసాగర్, ఏఐసీసీ సెక్రటరి గోగాడ శ్రీనివాస్, అలాగే పలువురు సీనియర్ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేలా ఓటర్ల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ ర్యాలీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

ఉత్సాహంగా టీచర్స్ క్రికెట్ పోటీలు

చీపురుపల్లి జట్టుపై మెరకముడిదాం మండల జట్టు విజయకేతనం

విశాలాంధ్ర-మెరకముడిదాం : టీచర్స్ క్రికెట్ పోటీల్లో మెరక ముడిదాం మండలం జట్టు చీపురుపల్లి జట్టు పై విజయం సాధించింది. ఆదివారం గరివిడి లో జరిగిన డివిజన్ స్థాయి లెదర్ (కుట్లు) బాల్ తో జరిగిన ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో మెరక ముడిదాం టీం చీపురుపల్లి టీం పై 110పరుగుల ఆధిక్యం తో విజయం సాధించింది. అలాగే టాస్ గెలిచి తోలుత బ్యాటింగ్ ఎంచుకున్న మెరకముడిదాం టీం 15ఓవర్లకు 217పరుగులు సాధించి ప్రత్యేర్థి చీపురుపల్లి జట్టు పై పట్టు బిగించింది అదేవిధంగా రెండవసారి బ్యాటింగ్ మొదలు పెట్టిన చీపురుపల్లి టీం 8వికెట్ల నష్టం తో 107పరుగులతో సరిపెట్టుకుంది. ఈ పోరులో మెరకముడిదాం జట్టు110పరుగుల ఆధిక్యం తో విజయం సాధించింది. నాటౌట్ బ్యాట్స్ మెన్ గా బూరి తవిటి నాయుడు గోపన్నవలస హై స్కూలు లో సోషల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బూరి తవిటి నాయుడు 14 సిక్స్ లు. 4 ఫోర్లు తో 116 రన్స్ చేసి నాటౌట్స్ బ్యాట్స్ మెన్ గా నిలిచారు. టీమ్ గెలుపు కు కారకులైన తవిటి నాయుడు మాస్టారికి ఉపాధ్యాయ బృందం అభినందించింది.

రాజాంలో భగవద్గీత శ్లోకాల పోటీలు ఘనంగా నిర్వహణ

విశాలాంధ్ర-రాజాం : సారధి శ్రీ విజయ కోదండ రమాశ్రయం సారథి ఆధ్వర్యంలో ఆదివారం రాజాంలో భగవద్గీత శ్లోకాల పోటీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు టి.టి.వి. రమణమూర్తి అధ్యక్షత వహించగా, భగవద్గీత 13వ అధ్యాయం ఆధారంగా శ్లోకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు రాజాం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డా. గోరంట్ల హనుమంతరావు, డా. టంకాల వెంకటేశం, డా. బందారు మహేష్, వికాస తరంగణి రాజాం అధ్యక్షులు వాకచర్ల వెంకట పైడిరాజు, గౌరవాధ్యక్షులు అమనాన నీలకంఠం, గెడ్డాపు శ్రీలక్ష్మి, ప్రజ్ఞా వికాస్ సమన్వయకర్త మురపా గణేష్, ఆశపు సూర్యనారాయణ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. భగవద్గీతలోని సందేశాలు విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకమని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలను పెంపొందిస్తాయని అతిథులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ శ్లోకాల పోటీలకు మామిడి సౌజన్య, దూబ లీల, మాటూరి లేపాక్షి, ఉప్పల భవాని, భారతి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులను పలువురు అభినందించారు.

ఎస్సీ ఎస్టీ కుటుంబాల విద్యుత్ బకాయిలు రూ.75 లక్షలు

విశాలాంధ్ర -వంగర: మండలంలోఎస్సీ, ఎస్టీ విద్యుత్ బకాయిలు మండలం మొత్తంమీదరూ.75 లక్షలుఉండటం వల్ల మండలంలో విద్యుత్ వినియోగ దారులు బకాయిలు వసూళ్లకు విద్యుత్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. విద్యుత్ బకాయిలు రోజు,రోజు కు పెరిగి పోతుండటం వల్ల విద్యుత్ అధికారులు గ్రామాల్లో బకాయిలు వసూలకు శనివారం నాడుమండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శనివారం నాడువిద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్.తిరుపతి రావు,వంగర ఎలక్ట్రికల్ ఎఈవి.సాంబశివ రావుఆధ్వర్యంలో మండల విద్యుత్ సిబ్బంది కలసి విద్యుత్ బకాయిలు వసూలకు గ్రామాల్లో పర్యటించారు. మండలంలో వీవీ ఆర్ పేట, జేకెగుమ్మడ రాజులగుమ్మడ, చినరాజులగుమ్మడ వంగర గ్రామాల్లో విద్యుత్ బకాయలు వసూళ్లు కు ప్రత్యేకమైన డ్రైవ్ నిర్వంచారు. మండలం లో సుమారు 1656 సర్వీసులుకు గాను 75 లక్షలు పై చిలుకు విద్యుత్ బకాయలు ఉండటం వలన ఈడ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అసిటెంట్ ఇంజినీర్ సాంబశివరావువెల్లడించారు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో భక్తిరసమయ కోలాట నృత్యం

కే.జీ.పూడి కోదండరామ మహిళ కోలాట బృందం నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర -వేపాద: విశాఖపట్నం జిల్లా సింహాచలంలోని శ్రీ వరాహ వెంకట లక్ష్మీ నరసింహ స్వామి (సింహాద్రి అప్పన్న) పవిత్ర సన్నిధిలో ఆదివారం భక్తి పరవశతను కలిగించే కోలాట నృత్య ప్రదర్శన అలరించింది. మండలంలోని కొండ గంగుపూడి గ్రామానికి చెందిన కోదండరామ మహిళా కోలాట బృందం గిరిజన మహిళలు తమ సంప్రదాయ కళను భక్తితో మేళవిస్తూ, సింహాద్రి అప్పన్నకు అంకితంగా కోలాట నృత్యాన్ని ప్రదర్శించారు. ఆలయ ప్రాంగణమంతా శ్రద్ధ, భక్తి, ఆనందోత్సాహాలతో నిండిపోయింది. ఈ సందర్భంగా గిరిజన మహిళలు మాట్లాడుతూ,తమ గ్రామంలోని కొంతమంది మహిళలు సంప్రదాయ కోలాట నృత్యాన్ని నేర్చుకుని, దైవసేవే లక్ష్యంగా సాధన చేసినట్లు తెలిపారు. తాము నేర్చుకున్న కోలాటం విజయవంతంగా పూర్తయితే, భవిష్యత్తులో వివిధ దైవ కార్యక్రమాల్లో ప్రదర్శించే అవకాశం కలగాలని కోరుకుంటూ సింహాద్రి అప్పన్న సన్నిధిలో కోలాట నృత్యం ప్రదర్శిస్తామని మొక్కుకున్నామని వెల్లడించారు. ఆ మొక్కును నెరవేర్చుకుంటూ, సాక్షాత్తు సింహాద్రి అప్పన్న సన్నిధిలో కోలాట నృత్యాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తమకు అపూర్వ అనుభూతిగా నిలిచిందని వారు తెలిపారు. ఈ కోలాట నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకోవడంతో పాటు, గిరిజనుల సంప్రదాయ కళలకు వేదికగా నిలిచి,ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పింది. సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో వారి భక్తి నాట్యం సార్థకమైందని భక్తులు అభిప్రాయపడ్డారు.

నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణంలో నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి కొండ్రు మురళి మోహన్‌ను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, రాజాంలో నాయి బ్రాహ్మణుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు కమ్యూనిటీ భవనం లేకపోవడం వల్ల వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కమ్యూనిటీ భవనం నిర్మాణం జరిగితే సంఘ సమావేశాలు, వివాహాలు, శుభకార్యాలు సక్రమంగా నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్, నాయి బ్రాహ్మణ సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, భవన నిర్మాణానికి స్థలం కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా, మండల, పట్టణ నాయకులు అధ్యక్షుడు పసుపురెడ్డి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు కోమరిగిరి వెంకన్న, కార్యదర్శి కొండేటి దుర్గారావు, ఉప కార్యదర్శి ఆచంట గణేషు,కోశాధికారి తాతపూడి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు నేలతూరి అప్పారావు, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎంపి వైద్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న: కోండ్రు జగదీష్

విశాలాంధ్ర-రాజాం: రాజాం, చీపురుపల్లి రోడ్డులో గల సాయి నటరాజ్ కల్యాణ మండపంలో ఆర్ఎంపి వైద్యుల ఆత్మీయ సమావేశంలో రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కోండ్రు జగదీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళంకు చెందిన భాను యూరోకేర్ హాస్పిటల్, యూరాలజిస్ట్, డా.. భానుమూర్తి. హారిక డెంటల్ మల్టీ స్పెషాలిటీ క్లినిక్, ఓరల్ , మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఆర్ ఎంపీ వైద్యులతో పాటు, కూటమి నేతలు పాల్గొన్నారు. ప్రతీ మంగళవారం రాజాం లో సాయిగణేష్, అమృత హాస్పిటల్ లో యూరాలజిస్ట్, డా.. భానుమూర్తి అందుబాటులో ఉంటారని అన్నారు. కిడ్నీ సమస్యలు, బ్లాడర్ క్యాన్సర్, జనరల్ లెపరో స్కోపి తదితర సమస్యలపై అందుబాటులో ఉంటారని అన్నారు. స్థానికులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురవాణ నారాయణ రావు, దుప్పల పూడి శ్రీను, టి.కన్నం నాయుడు, వంగా వెంకటరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నేడువిజయజినగరం వైసీపీ ర్యాలీకి వైసీపీ మండల నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్యనాయకులు తరలిరావాలని ఎంపీపీ,జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి సురేష్ ముఖర్జీ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోకూటమి ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, విద్యుత్ చార్జీల పెంపు, రైతు సమస్యలపై నిర్లక్ష్యం , ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా విజయనగరంలో ర్యాలీనిర్వహించనున్నా మన్నారు. నేడు సోమవారం ఉదయం 8.00 గంటలకు రాజాం పట్టణం సన్ రైస్ హాస్పిటల్ వద్దకు ప్రతి ఒక్కరూ చేరుకోవాలని తదనంతరం ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే భారీ ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,వైద్యరంగాన్ని కాపాడే ఉద్యమానికి అందరూ స్వచ్ఛందంగా సహకరించి ర్యాలీని విజయవంతం చేయాలనిఆయనకోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ,విద్యుత్ చార్జీల పెంపు, రైతు సమస్యలపైప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,వైద్యరంగాన్ని కాపాడే ఉద్యమానికి అందరూ స్వచ్ఛందంగా సహకరించి ర్యాలీని విజయవంతం చేయాలనిఆయనకోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, విద్యుత్ చార్జీల పెంపు, రైతు సమస్యలపై నిర్లక్ష్యం,ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన కోటి సంతకాలకార్యక్రమంలో సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా కేంద్రం విజయనగరం నుంచి తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయానికి తరలించనున్న సందర్భంగా ఈ నేడు 15 న విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లుఆయనతెలిపారు. పేదలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యవిద్యను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం అన్ని ప్రాంతాలలో విజయవంతంగాపూర్తయిందన్నారు. ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ భారీ ర్యాలీలో అందరమూ పాల్గొనాలని కోరారు. చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మంచి వక్తలను తయారు చేయాలి

సమిష్టి పోరాటాలు అవసరం

జెవివి వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సమాజంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించాలంటే మంచి వక్తలను తయారు చేయాల్సిన బాధ్యత జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలపై ఉందని ఆ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మంచి వక్తలను తయారు చేయగలిగితే చైతన్యవంతమైన సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలో వక్త కార్యక్రమాలు నిర్వహించి మంచి ఉపన్యాసకులను తయారు చేయాలని జెవివి కార్యకర్తలకు ఆయన సూచించారు. ప్రధాని మోడీ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది కాలం పాటు పంజాబ్,హర్యాన రైతులు నిర్విరామంగా చేసిన సమిష్టి పోరాటాల ఫలితంగా ఈ నల్ల చట్టాలను ప్రధాని మోడీ రద్దు చేశారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మిర్యాల కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెవివి జాతీయ నాయకులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ పైల రమేష్ రాజు, జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్,రాష్ట్ర నాయకులు గంద్రేటి లక్ష్మణరావు, గంద్రేటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ నిర్లక్ష్యంతో పెరిగిన భూకబ్జాలు

కోర్టు మెట్లెక్కిన 138/4 భూమి కేసు

విశాలాంధ్ర- శృంగవరపుకోట: పట్టణం పెదఖండేపల్లి రోడ్డులో ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఆఫీస్ పక్కనే ఉన్న సర్వే నం.138/4 భూసర్వే వివాదం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ అవసరాల కోసం రెవెన్యూ అధికారులు ఈ భూమిని ఎలక్ట్రికల్ శాఖకు అప్పగించగా, దాని కొంతభాగంలో విద్యుత్ సబ్‌స్టేషన్, అధికారుల భవనం నిర్మాణం పూర్తి చేశారు. అయితే మిగిలిన చోట కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ఎలక్ట్రికల్ శాఖ అడ్డుకుంది. దీనిపై ఆక్రమణదారులు సర్వే నం.138/3 జిరాయితీ డాక్యుమెంట్ చూపిస్తూ కోర్టు నుంచి స్టే తెచ్చుకోవడంతో వ్యవహారం క్లిష్టమైంది. ప్రభుత్వ అధికారులు స్టేపై కోర్టులో పిటీషన్ వేసి ప్రస్తుతం కేసు న్యాయస్థానంలోనిదే. ప్రభుత్వ భూమికి ఆనుకుని ఉన్న జిరాయితీ భూమి సర్వే నెంబర్లను ఆధారంగా తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు పలువురిని మోసగించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు కొనుగోలు దారులు మోసపోయి దిక్కుతోచని పరిస్థితికి చేరారు. రెవెన్యూ శాఖ నిర్లక్ష్యమే ఇలాంటి పరిస్థితులకు కారణమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక్కడ అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి సంబంధిత శాఖ ఉద్యోగి అని స్థానికులు గుసగుసలాడుతున్నారు.

సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండ్రు

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణంలోని పాలకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటైన సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎంఆర్ వంటి పేరున్న సంస్థలు రాజాంలో ఏర్పాటవడం వల్ల ప్రజలకు నాణ్యమైన వస్తువులు అతి తక్కువ ధరలకే అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఈ షాపింగ్ మాల్ ఏర్పాటు ద్వారా పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలగడం ఎంతో ఆనందకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజాం వాణిజ్య అభివృద్ధికి ఇటువంటి సంస్థలు దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోండ్రు జగదీష్, నంది సూర్యప్రకాశరావు, గురవాణ నారాయణరావు, టి. కన్నం నాయుడు, దుప్పలపూడి శ్రీను, వంగా వెంకటరావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, మరిపి జగన్మోహన్, మద్దు హరినాథ్, మాడుగుల జయరాం తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రముఖ సినీనటి నృత్య కళాకారుణి కుమారి సాయిచే భరతనాట్య ప్రదర్శన

విశాలాంధ్ర -బొబ్బిలి: ఈనెల 17సాయంత్రం శ్రీ కళాభారతి కార్యవర్గం ఆధ్వర్యంలో పెన్షనర్స్ సమావేశం సందర్భంగా పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కళాభారతి ప్రధాన కార్యదర్శి నంబియార్ వేణుగోపాలరావు తెలిపారు. ఆదివారం కళాభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా విశాఖపట్నం శ్రీ సాయి నట సమాఖ్య వారిచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ సినీనటి మరియు నృత్య కళాకారిణి కుమారి సాయి ప్రియ చే భరతనాట్యం ప్రదర్శన ఉంటుందని అన్నారు. తరువాత విశాఖ నట సమాఖ్య వారిచే "పుటుక్కు జరజర డుబుక్కుమే అనే హాస్య సాంఘిక నాటిక ప్రదర్శించబడునని తెలిపారు. అనంతరం ఆనందోబ్రహ్మ అకాడమీ వారిచే ' అల్లుడా.. మజాకా" కామెడీ స్కిట్ ఉంటుందని అన్నారు.. అన్ని వర్గాల కళాకారులు, ప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కర్రీ సత్యనారాయణ, కళాకారులు యం.విజయ మోహన్ రావు, చప్ప అప్పల నాయుడు, జి.కరుణ కుమార్, పాల్గొన్నారు.

యూత్ ఏషియన్ పారా గేమ్స్ లో గోల్డ్ మెడల్ తో సత్తా చాటిన ప్రేమ్ చంద్

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : దుబాయ్ వేదికగా జరుగుతున్న యూత్ ఏషియన్ పారా గేమ్స్ - 2025 లో పారా బాడ్మింటన్ క్రీడాకారుడు పొట్నూరు ప్రేమ్ చంద్ గోల్డ్ మెడల్ సాధించడం జిల్లాకు గర్వకారణమని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు విజయాలు సాధించడం వెనుక ప్రేమ్ చంద్ సంకల్పం, నిరంతర సాధనతో బాటు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వి. రామస్వామి లు అందించిన ప్రోత్సాహం ఉన్నాయని అన్నారు. ఈ నెల 7 నుండి 14 వరకు దుబాయ్ లో జరుగుతున్న ఈ యూత్ ఏషియన్ పారా గేమ్స్ లో గతం కంటే పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ బాడ్మింటన్ ఎస్.హెచ్ 6 కేటగిరి లో గోల్డ్ మెడల్ సాధించి జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో మారు మోగేలా చేసాడని అన్నారు. పొట్నూరు ప్రేమ్ చంద్ విజయం పట్ల జిల్లా కలెక్టర్ రాం సుందర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వర రావు లు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్ లో దేశానికి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.